
ఉమ్మడి వరంగల్
# తరంగాలు
హనుమకొండ - వరంగల్ - జనగామ - మహబూబాబాద్ - భూపాలపల్లి - ములుగు

తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



### ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న
# ఏకైక పార్టీ బీజేపీ



- ఎన్నో దశాబ్దాలపాటు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ స్వార్థ రాజకీయాల కోసం దేశ భవిష్యత్తును నిర్వీర్యం చేసింది
- దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా తీర్చిదిద్దడానికి నరేంద్ర మోదీ ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తుంది
- సేవా పక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలి
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ



**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 14,తరంగాలు** : ఏ పార్టీ అయినా రాజకీయ స్వలాభం కోసం పని చేస్తుందని, కానీ భారతీయ జనతా పార్టీ మాత్రమే దేశ సేవ, సుపరిపాలన, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ అన్నారు.ఆదివారం జాతీయ పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ పిలుపు మేరకుసేవాపక్షం-2025 కాశీబుగ్గ మండల కార్యశాలకి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ ముఖ్యఅతిథిగాద హాజరయ్యారు.అనంతరం వెంకట రమణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్

2

### రోగులకు మెరుగైన
# వైద్యం అందించాలి


2

వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
వర్ధన్నపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

### కాంగ్రెస్ లో చేరలేదని సొసైటీ
# చైర్మన్ల తొలగింపు
### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**హన్మకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 14,తరంగాలు** : కాంగ్రెస్ పార్టీలో చేరలేదని నెపంతో సొసైటీ చైర్మన్లను తొలగించడం దుర్మార్గపు చర్య అని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.ఆదివారం హనుమకొండలోని వారి నివాసంలో నియోజకవర్గంలోని పలువురు ప్రాథమిక సహకార సంఘం చైర్మన్లతో

2

### మహాత్ముడు చూపిన శాంతి, అహింస, స్వదేశీ మార్గాలు
# సమాజానికి ఎంతో అవసరం

గాంధీజీ లక్ష విగ్రహాల ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం
బాపుబాట గాంధేయం జగజ్జయం
ఇంటింటా గాంధీ ప్రతి హృదయంలో శాంతి
గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ - గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ
లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శనకు పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు


2

### మహబూబాబాద్,కేసముద్రం మండలాల్లో
# విస్తృతంగా పర్యటించిన కలెక్టర్



**మహబూబాబాద్,ప్రతినిధి, సెప్టెంబర్. 14,తరంగాలు** :జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మహబూబాబాద్, కేసముద్రం మండలాలలో విస్తృతంగా పర్యటించారు. కంబాలపల్లి యూరియా పంపిణీ కేంద్రాన్ని సందర్శించి సరఫరా చేస్తున్న ప్రక్రియను పారదర్శకంగా ప్రతి ఒక రైతుకు అందే విధంగా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతు యొక్క వివరాలు సేకరించి ఆన్లైన్ మిషన్, రిజిస్టర్ లో నమోదు చేసి అమ్మకాలు కొనసాగించాలని, రైతుల సౌకర్యం ఇప్పటికే అన్ని సౌకర్యాలు కల్పించామని మండల స్థాయి యూరియా కోఆర్డినేషన్ కమిటీల మీటింగ్ ల ద్వారా రైతులకు వ ా ా ం ద ్ స ్ ా

3

## ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న

# ఏకైక పార్టీ బీజేపీ




**మొదటి తరువాయి** 2 వ తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లాలోనూ బిజెపి నాయకులు, కార్యకర్తలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛభారత్, రక్తదాన శిబిరం, పేదలకు అండగా ఉంటూ, దివ్యంగులను సన్మానించుకుని వారికీ వీలైనంత సహాయ సహకారాలు అందిచటం తదితర సేవా కార్యక్రమాలు చేపట్టి సేవాపక్షం విజయవంతం చేయాలని కోరారు. నరేంద్ర మోదీ అధికారంలోకి రాగానే త్రిపుల్ తలాక్, ఆర్టికల్ 370, రామ జన్మదిన భూమి అయోధ్య, పాకిస్తాన్ మీద జరిపిన సర్జికల్ స్ట్రైక్స్ ,ఇటీవల జరిపిన ఆపరేషన్ సింధుర్ ఇలాంటి సహసమైనా నిర్ణయాలు మన ప్రధాని మోదీ తీసుకున్నారు.ఎన్నో దశాబ్దాలపాటు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ స్వార్థ రాజకీయాల కోసం దేశ భవిష్యత్తును నిర్వీర్యం చేసిందన్నారు. కాంగ్రేస్ పార్టీ, ఎప్పుడు వారి సొంత రాజకీయ లాభం కోసం చూసిందే తప్ప, ఏ రోజు ప్రజల ఆకాంక్ష మేరకు పని చెయ్యలేదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమ కన్వీనర్ కనుకుంట్ల రంజిత్ , కో కన్వీనర్ శ్రీ కర్నె రవీందర్ , సంగీత్, జిల్లా ప్రధాన కార్యదర్శి భాకం హరిశంకర్, కాశీబుగ్గ మండల అధ్యక్షులు అపురూప సాయి , సీనియర్ బీజేపీ నాయకులు సముద్రాల పరమేశ్వర్ , ఎస్సి మోర్చా అధ్యక్షులు మార్టిన్ లుతార్ , సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్ , ఉపాధ్యక్షులు రఘున్న రెడ్డి,మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన

# వైద్యం అందించాలి

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు**





**వర్ధన్నపేట ప్రతినిధి, సెప్టెంబర్ 14,తరంగాలు** : అకాల వర్షాలకు విష జ్వరాలకు గురవుతున్న సందర్భంగా ఆస్పత్రి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.ఆదివారం వర్ధన్నపేట పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ( సిహెచ్ సి ) ని వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ డాక్టర్లు, నర్సులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించగా విధులు నిర్వహించాల్సిన డాక్టర్లు చాలా వరకు లేకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.రోగులకు సరిపడా వైద్యులు అందుబాటులో లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. డ్యూటీలో ఉండాల్సిన డాక్టర్ల కంటే కేవలం ఇద్దరు డాక్టర్లు కనిపించకపోవడంతో ఎమ్మెల్యే జిల్లా ఆరోగ్య శాఖ అధికారులకు ఫోన్ చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆకస్మిక పర్యటనతో ఆసుపత్రి సిబ్బందిలో కలవరం మొదలైంది.ఈ సందర్భంగా ఆసుపత్రిని మొత్తం కలియ తిరిగి రోగులకు స్వయంగా పరామర్శించి వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్లను ఆసుపత్రి కి అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. లేకుంటె ఏమేమి మౌలిక సదుపాయాలు కావాలో లికిత పూర్వకంగా నా దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే నాగరాజు వైద్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముడు చూపిన శాంతి,అహింస,స్వదేశీ మార్గాలు సమాజానికి ఎంతో అవసరం



**గాంధీజీ లక్ష విగ్రహాల ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం**
**బాపుబాట గాంధేయం జగజ్జయం ఇంటింటా గాంధీ ప్రతి హృదయంలో శాంతి**
**గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ - గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శనకు పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**హన్మకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 14,తరంగాలు** : మహాత్ముడు చూపిన శాంతి, అహింస, స్వదేశీ మార్గాలు ఈరోజు సమాజానికి ఎంతో అవసరమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మహాత్మా గాంధీ జీవితం, సిద్ధాంతాలు, మార్గదర్శనాన్ని ప్రస్తుత తరానికి పరిచయం చేసేందుకు చేపట్టిన "లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన"కు సంబంధించిన పోస్టర్‌ను వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గ్లోబల్ గాంధీ ఫెడరేషన్ నుండి వచ్చిన నిర్వాహకులు, అక్టోబర్ 10, 11, 12, 13 తేదీలలో హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో జరగబోయే మహాత్మా గాంధీ జాతీయ సుస్థిర విజ్ఞాన సదస్సు, స్వదేశీ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొనాలని ఎమ్మెల్యే నాగరాజు ను ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గాంధీ సిద్ధాంతాలను యువతకు చేరవేయడానికి ఇలాంటి కార్యక్రమాలు బహుళంగా నిర్వహించాలి. లక్ష గాంధీజీల విగ్రహాల ప్రదర్శన అనేది ఒక సాంస్కృతిక, సమాజ మార్పు కాంక్షతో కూడిన విప్లవాత్మక ఆలోచన గాంధీజీ బాపూ చూపిన మార్గంలో శాంతి, అహింస మార్గంలో ప్రజలందరూ నడుచుకోవాలని కోరుతూ అక్టోబర్ 10, 11, 12, 13 తేదీలలో హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో జరగబోయే మహాత్మా గాంధీ జాతీయ సుస్థిర విజ్ఞాన సదస్సు విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కోఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరలేదని సొసైటీ

# చైర్మన్ల తొలగింపు



**మొదటి తరువాయి**

సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..అగస్ట్ నెల 14వ తేదీన ప్రాథమిక సహకార సంఘాల పాలకవర్గ పదవి కాలం పొడిగించిన రోజు నుండే ఇతర పార్టీలకు చెందిన చైర్మన్లను కాంగ్రెస్ పార్టీలో చేరాలని అధికార పార్టీ నాయకులు,అధికారులు ఒత్తిడి తెచ్చిన పార్టీ మారని చైర్మన్లను పొంతనలేని సాకులతో తొలగించడం ఈ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు.ఎన్నికల ప్రచారంలో 2 లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతులు ఎవ్వరు చెల్లించద్దని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రుణాలు మాఫీ చేస్తామని ప్రగల్బాలు పలికిన సీఎం రేవంత్ రెడ్డి మాటలు నమ్మి రైతులు రుణాలు చెల్లించకుండా ఉన్నారు.ఇప్పుడు అదే సొసైటీ పాలకర్గంలో 2 లక్షలలోపు అప్పు ఉన్న సభ్యులను రుణాలు బాకీ ఉన్నారని తొలగించడం విడ్డురంగా ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎంత మంది రైతులకు రుణాలు మంజూరు చేశారో తెలపాలని అన్నారు.దమ్ముంటే ఇప్పుడున్న పాలకవర్గాలను రద్దు చేసి ఎన్నికలకు వెళ్లాలని సవాలు విసిరారు.అధికార పార్టీ నాయకుల మెప్పుకోసం అధికారులు పాలవర్గాలను బెదిరింపులకు పాల్పడడం సబబు కాదన్నారు.ఎన్నికల్లో గెలిచే సత్తాలేకనే పార్టీ మారాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు.ఓటమి భయంతోనే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఎన్నికలు నిర్వహించే దమ్ములేదు.వ్యవసాయానికి సరిపడా యూరియా అందివ్వలేని చేతకాని ఈ ప్రభుత్వానికి రైతుల ఉసురు తాకడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘాల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు

# ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శ





**హన్మకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 14,తరంగాలు** : హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మృతుల కుటుంబాలను పరమార్శించారు. హన్మకొండ జిల్లా హసన్పర్తి మండలం పరిధిలోని మడిపల్లి గ్రామానికి చెందిన పాటి ఆరిఫ్ గౌడ్ తండ్రి పాటి మొగిలి గౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి మొగిలి గౌడ్ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన గనబోయిన ఎల్లయ్య ఇటీవల పాముకాటు గురై మృతి మృతి చెందగా ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం జయగిరి గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ



కొత్తకొండ సుభాష్ గౌడ్ తల్లి ఉపేంద్ర ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి ఉపేంద్ర చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అదే గ్రామానికి చెందిన సఫాయి కార్మికుడు రేణుకుంట్ల ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఎమ్మెల్యే వెంట హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ పల్లె దయాకర్ మాజీ సర్పంచ్ చిర్ర సుమలత - విజయ్, గ్రామ పార్టీ అధ్యక్షులు మాచర్ల మహేందర్, రామంచ ప్రభాకర్, మండల, గ్రామ స్థాయి నాయకులు తోకల లక్ష్మారెడ్డి, మేడిపల్లి మదన్ గౌడ్, బండ రత్నాకర్ రెడ్డి, పేసరు శ్రీనివాస్ రెడ్డి, వట్టి శ్రీనివాస్ రెడ్డి, చిలువేరు రమేష్, గొర్రె కిరణ్, కేతపాక భగత్, రామంచ ఐలయ్య, అశోక్, సౌరం చరణ్, క్రాంతి, గణేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# ఉద్యోగులకు పదవి విరమణ తప్పదు

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస నాయక్**





**పర్వతగిరి, సెప్టెంబర్ 14,తరంగాలు:** ఉద్యోగులకు పదవి విరమణ తప్పదు అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస నాయక్ అన్నారు.పర్వతగిరి మండల కేంద్రంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలిగా రుక్మిణి అమ్మ విధులు నిర్వహించి పదవీవిరమణ పొందుతున్న సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై పదవీ విరమణ పొందిన రుక్మిణి అమ్మ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా రుక్మిణి అమ్మ ఉద్యోగంలో చాలా గుర్తింపు తెచ్చుకుని అంకిత భవంతో పని చేశారని తెలిపారు. అంగన్వాడి ఉపాధ్యాయురాలుగా పసిపిల్లల మనసు దోచుకుని, అమ్మలా లాలించి, గురువుగా ఓనమాలు దిద్దించి ఎంతోమంది పిల్లలను తన చేతుల మీదుగా ఉత్తములుగా తీర్చిదిద్దిన రుక్మిణి అమ్మ పధవి విరమణ కార్యక్రమంలో పాలు పంచుకోవడం గర్వంగా ఉందని అన్నారు. ఒకపక్క రేపట్నుంచి రుక్మిణి అమ్మ అంగన్వాడి కేంద్రానికి దూరంగా వుంటారన్న విషయం బాధ కలిగిస్తుందన్నారు.పదవీవిరమణ పొందుతున్న ప్రతి ఒక్కరూ పదవీవిరమణ తరువాత జీవితాన్ని ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, కొమ్ము రమేష్, రమేష్ నాయక్, రాజు, జాటోత్ బద్రి నాయక్ రోల్లకల్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ ఇతర ముఖ్యనాయకులు బొట్ల వెంకన్న, కనకరాజు, చల్ల వెంకన్న, అంగన్వాడి టిచర్లు,సిబంధి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్,కేసముద్రం మండలాల్లో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్


సౌకర్యాలుకల్పించామన్నారు.నిత్యం యూరియా పంపిణి పై అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ సహకార, అన్ని విభాగాల సిబ్బంది క్షేత్రస్థాయిలో విధులలో ఉన్నారనితెలిపారు.కేసముద్రం మండలం అమీన్ పూర్ లో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.హాస్టల్లోని డైనింగ్ హాల్, స్టోర్ గది, కిచెన్ షెడ్, పరిసరాలనుపరిశీలించారు.పిల్లలకు షెడ్యూలు ప్రకారం సూచించిన విధంగా బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్, వైద్య పరీక్షలు, ప్రతి సబ్జెక్టు పై అవగాహన డిజిటల్ తరగతులు క్రీడా సాంస్కృతిక విభాగాలలో శిక్షణలో అందించాలని సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, తహసిల్దార్ వివేక్, రాజేశ్వరరావు, ఎంపీడీవో క్రాంతి, బి.వెంకన్న,తదితరులు ఉన్నారు.



## ఖానాపురం మండల లంబాడి జాక్ కన్వీనర్‌గా

# గుగులోతు కిషన్ నాయక్





**ఖానాపురం,సెప్టెంబర్ 14, తరంగాలు:**ఖానాపూరం మండలం జాక్ కన్వీనర్ గా గుగులోతు కిషన్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఖానాపురం మండలంలోని 35 తండా లను తిరిగి తండా కమిటీలు, గ్రామాల్లో గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. మొత్తం 20 మంది సభ్యులతో కమిటీ ఎన్నుకున్నారు. కులాల మధ్య చిచ్చు పెడుతున్న భద్రాచలం ఎమ్మెల్యే సోయం బాబురావు,తెల్లం వెంకటరావు లంబాడి లు బంజారాలు ఎస్టీలు కారు అని వీరికి ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని సుప్రీంకోర్టులో కేసు వేశారు. మేము రాజ్యాంగ బద్ధంగానే ఎస్టి హెూదా కలిగి ఉన్నామని మేము వల సమాధులం కాము మేము ఈ దేశంలో మూలవాసులం మాత్రమే అన్నారు. ఈ సమావేశంలో లంబాడి జేఏసీ కమిటీ గౌరవ ముఖ్య సలహాదారులు 1. గుగులోత్ బాలు నాయక్, జాటోతు బాలు నాయక్,కోకన్వీనర్ భూక్య వెంకన్న, అంగోత్ రమేష్,బోడ పుల్ సింగ్,గుగులోతు సుమన్ నాయక్,తేజావత్ రెడ్డి,బాదావత్ బాలకిషన్,బిక్షపతి నాయక్,రమేష్ నాయక్, జాటోతు రమేష్ నాయక్,తేజావత్ కృష్ణ,బాదావత్ రవి నాయక్,గుగులోతు రాజు నాయక్, గుగులోతు సంతోష్ నాయక్, తేజవత్ లవన్ నాయక్,మూడు వీరన్న నాయక్,తేజవత్ శ్రీను,భూక్యా మోహన్,బానోతు బిక్షపతి,బానోతు రమేష్ నాయక్,బోడ ఫూలు నాయక్,జాటోత్ రమేష్,సంతోష్ నాయక్,మూడు బాలకృష్ణ నాయక్, బోడ దేవా నాయక్,బానోతు రవి నాయక్,దరంసోత్ బాలు,బానోతు లాల్ సింగ్ నాయక్,బాధవత్ శ్రీను నాయక్,భూక్యా తరుణ్ నాయక్,నరేందర్ నాయక్,గుగులోతు హాచ్య నాయక్ అందరు పాల్గొన్నారు.

# నడికూడ మండల ఎస్సీ సెల్ గౌరవ అధ్యక్షులుగా కొడపాక రాజయ్య


**సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన నర్సక్కపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు**



**నడికూడ సెప్టెంబర్14 తరంగాలు:** నడికూడ మండలం నర్సక్క పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడపాక రాజయ్య ని నడికూడ మండల ఎస్సీ సెల్ గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నర్సక్కపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వారికి శాల్వాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ సందర్భంగా కొడేపాక రాజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ,పార్టీ ఇచ్చిన ఆదేశాలను తుచా తప్పకుండా పాటిస్తూ స్థానిక ఎన్నికల్లో మండలంలో అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి కృషి చేస్తానని ఈ యొక్క పదవి రావడానికి సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి జిల్లా ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో నర్సక్క పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు జుక్క జువ్వ కుమారస్వామి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గుర్రాల సాంబ రెడ్డి, మండల కోశాధికారి తలగంప రాజు, ఇందిరమ్మ కమిటీ సీనియర్ నాయకులు కొడేపాక ఐలయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుర్ర సురేందర్ గౌడ్, సీనియర్ నాయకులు కొడెపాక రంగయ్య తదితరులు పాల్గొన్నారు..

# రైతులెవరు యూరియా విషయంలో అధైర్య పడవద్దు

**కేసముద్రం ప్రతినిధి,సెప్టెంబర్. 14, తరంగాలు:** ప్రాథమిక వ్యవసాయ సంఘం ధనసరి కేసముద్రం బ్రాంచ్ యందు, యూరియా పంపిణి కార్యక్రమం ను అకస్మికం గా తనికి చేసిన మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి సరిపడా యూరియా వస్తుంది కాబట్టి, రైతులు ఎవరు అధర్య పడవద్దని వారు కోరారు.యూరియా పంపిణి కోసం అన్ని శాఖల అధికారులతో సెంటర్ వారీగా టీమ్ లు ఏర్పాటు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని వారు



తెలియజేసారు.అనంతరం మండల ప్రత్యేక అధికారి- కేసముద్రం అధ్యక్షతన వ్యవసాయ శాఖ,రెవిన్యూ శాఖ,పోలీస్ శాఖ,పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో యూరియా పంపిణి పై సమన్వయ సమావేశం ఎంపీడీఓ ఆఫీస్ యందు ఏర్పాటు చేయటం జరిగింది.మండల ప్రత్యేక అధికారి మధుసూదన రాజు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,రైతు భరోసా పోర్టల్ లో ఉన్న రైతుల డాటా ఆధారంగా రెవిన్యూ గ్రామాల వారిగా సొసైటీ వారిగా యూరియా పంపిణీచేసిరైతులకుఎటువంటిఇబ్బంది కలగకుండా సరఫరా చేస్తున్నామని,గత పది రోజులలో 15,765 మంది రైతులకు గాను 8,133 బస్తాలు యూరియా కేసముద్రం మండలం లో 2 ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారాపంపిణి చేయడం జరిగిందని వారు తెలియజేసారు.కేసముద్రం మండలానికిఈ వానాకాలం సీసన్ 2025-26కు గాను 65,000 యూరియా బస్తాలకు గాను ఇప్పటి వరకు 49,250 బస్తాలు పంపిణి చేశామనిమిగతా బస్తాలు తెప్పించి రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సరఫరా చేస్తామని తెలియజేసారు.

# పనులను వేగవంతం చేసి,నాణ్యతతో పూర్తి చేయాలి

## వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు ఫీడర్ ఛానల్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు







**వర్ధన్నపేట ప్రతినిధి, సెప్టెంబర్ 14,తరంగాలు :** పనులను వేగవంతం చేసి, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశించారు. ఆదివారం వర్ధన్నపేట మండల కేంద్రం లోని కోనారెడ్డి చెరువుకు నీటిని అందించే ఫీడర్ ఛానల్ కాలువ పనులను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పరిశీలించారు. గత రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే నాగరాజు స్వయంగా పనులను ప్రారంభించిన విషయం తెలిసిందే. పనులు ఎంతవరకు జరిగాయో తెలుసుకోవడానికి, వాటి పురోగతిని సమీక్షించడానికి ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించారు. అనంతరం కోణాయిచలం నుంచి కోనారెడ్డి చెరువుకు వరకు వచ్చే దమ్మన్నపేట క్రాస్ వద్ద గల కట్టు కాలువను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ కోణాయిచలం నుంచి కోనారెడ్డి చెరువుకు నీరందించడం వల్ల వర్ధన్నపేట పరిసర ప్రాంతాలలోని వ్యవసాయ భూములకు సాగునీరు అందుతుందని, తద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. అలాగే ఈ పనుల వల్ల స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు. చెరువు మరమ్మత్తులు, ఫీడర్ ఛానల్ పనుల వల్ల వర్ధన్నపేట ప్రాంతంలో భూగర్భ జలాల మట్టం కూడా పెరుగుతుందని, దీనివల్ల వేసవిలో ఎదురయ్యే తాగునీటి సమస్యలు కూడా కొంతవరకు తగ్గుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,వర్ధన్నపేట పట్టణ ఇంచార్జ్ కృష్ణా రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# నీవు ప్రజా ప్రతినిధిగా పనికిరావు



**పరకాల సెప్టెంబర్ 14 తరంగాలు** పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి ముసుగులో అందినంత దోచుకుతున్నావ్, చల్లా ఇన్రా పేరుతో ప్రజాధనాన్ని దోచుకుతున్నావు, నేను ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నా దొంగే దొంగ అని అన్నట్లుగా మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి విమర్శలు ఉన్నాయి, ప్రజల శ్రేయస్సు ప్రజల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం. రాజకీయ లబ్ధిపొందాలని కెసిఆర్ కుటుంబం నుండి మొదలు నియోజకవర్గ నాయకులకు ఫ్యాషన్ అయిపోయిందని అన్నారు. యూరియా కొరతపై బిఆర్ఎస్ నాయకులు రైతులను అయోమయంలో పడేలా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, బాధ్యతగల రాజకీయ పార్టీలు ప్రజలను తప్పుదోవన పట్టించకుండా నిజాయితీగా ఉండాలని అన్నారు. ఇప్పటివరకు ఉమ్మడి జిల్లాకు మొత్తం 16 వేల మెట్రిక్ టన్నుల గాను 14వేల 500 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, మిగతా యూరియా మరి కొద్ది రోజుల్లో వస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి చేస్తున్న విమర్శలు బాధ్యత రహితానికి నిదర్శనం అని, రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. ఖమ్మంలో రైతులకు బేడీలు వేసి జైలుకు పంపిన చరిత్ర మీదనీ, వడ్ల కుప్పల మీదనే గుండెపోటు వచ్చి రైతులు మరణించింది మీ టిఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్నారు. అభివృద్ధి గురించి అవగాహన ఉన్నదా అని అడిగే స్థాయి నీకు ఉన్నదా అని ప్రశ్నించారు. పరకాల ను విద్యా, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కృషి చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే పెండింగ్ బిల్లులను చెల్లించాము,49 వేల కోట్ల రూపాయలు బకాయిలు పెట్టి పోయిన దుర్మార్గపు ప్రభుత్వం మీ టిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. నెలకు 6వేల కోట్లతో సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు పెడుతూ 6500 కోట్ల అప్పును కడుతున్నామని అన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధి ముసుగులో దోచుకు తింటే ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలనే మేము కష్టపడి పనిచేస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలో వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని వారి కోసం డైరీ, కుట్టు శిక్షణా కేంద్రాలు అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను తీసుకొని వచ్చి విద్యారంగంలో అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించేందుకు కృషి చేస్తున్నానని అన్నారు. అవసరం లేనిచోట చెక్ డ్యామ్ లను,రోడ్లను నిర్మించి దోచుకుతిన్నావు. టెక్స్టైల్ పార్క్ అభివృద్ధి చేస్తున్నాం 863 ఇండ్లు ఇచ్చాం, మోడ్రన్ విలేజ్ గా అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. హాస్పిటల్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హాస్పిటల్ బిల్లులు ఇప్పించలేని చేతకాని దద్దమ్మువు మాపై విమర్శలు చేస్తున్నావ్ 11.5కోట్ల నీ బిఆర్ఎస్ హాయంలో పెండింగ్లో హాస్పటల్ బిల్లులు ఉన్నాయని మా ప్రభుత్వం అట్టి బకాయిలు చెల్లించిందని అన్నారు. యూరియా సప్లై చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉందని, యూరియా పై బిఆర్ఎస్ నాయకులు ఎక్కడ కూడా కేంద్రాన్ని,బిజెపిని విమర్శించడం లేదని ఆ రెండు పార్టీలు ఒకటే అన్నారు. కేంద్రంపై కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ హిందీ భాషా దినోత్సవం



**పర్వతగిరి,తరంగాలు(సెప్టెంబర్ 14):** పర్వతగిరి మండల కేంద్రం లోని మోడల్ జూనియర్ కళాశాలలో జాతీయ హిందీ భాషా దినోత్సవం ను మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ సూచనల మేరకు మేరా యువ భారత్ వాలంటీర్ రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. హిందీ భాషను కేంద్ర ప్రభుత్వం అధికార భాషగా సెప్టెంబర్ 14న గుర్తించారని, భాషాపరంగా హిందీ ఎంత ప్రాముఖ్యత ఉందో విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులకు హిందీ భాష పట్ల అవగాహన కొరకు వ్యాసరచన పోటీలను నిర్వహించి, గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధాన చేయడం జరిగింది. తదనంతరం విద్యార్థిని విద్యార్థులు,ఉపాధ్యాయులు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హిందీ ఉపాధ్యాయురాలు గౌతమి, సునీత మరియు మేరా యువ భారత్ వాలంటీర్ రాజేందర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**నడికూడ సెప్టెంబర్ 14 తరంగాలు** నడికూడ మండల కేంద్రంలో జెడ్ పి హెచ్ ఎస్1992బి93వ సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు నడికూడ మండల కేంద్రంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకొవడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆనాటి మధుర జ్ఞాపకాల నీ గుర్తుచేసుకుని ఆనందంగా ఆప్యాయంగా గడపడం జరిగింది. అదే విధంగా ఉపాధ్యాయుడు ఎక్కటి సురేష్ రెడ్డి నీ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో విద్యార్థులు దురిశెట్టి చంద్రమౌళి, రాజేశ్వర్ రావు, రామచందర్, శ్రీధర్ రావు వెంకటేశ్వర్లు, సంపత్, రమేష్, భాస్కర్ ఎల్లస్వామి, రాజు, నాగరాజు, అనిల్, శ్రీను, అరుణ, శోభ, శారద, తిరుమల, కల్పన, ఈశ్వరి, కల్పన, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునికి

# గంట పరామర్శ



**కేసముద్రం ప్రతినిధి, సెప్టెంబర్. 14, తరంగాలు:** కాట్రపల్లి గ్రామంలోని గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ,మోకాళ్ళ ఆపరేషన్ చేయించుకుని హాస్పటల్ నుండి డిశ్చార్జి అయిపోయి ఇంటి వద్ద ఉంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దలు పాల్వాయి వెంకట్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు గుగులోతు దస్రు నాయక్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు దయాకర్ ,చాగంటి యాదగిరి, వేముల శ్రీనివాస్ రెడ్డి,గ్రామ కమిటీ ఉప అధ్యక్షులు పుట్టా ప్రభాకర్, సోలాపురం సంజీవరెడ్డి తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ఘనంగా రాకేష్ యాదవ్

# పుట్టినరోజు వేడుకలు



**మహబూబాబాద్, ప్రతినిధి, సెప్టెంబర్. 14, తరంగాలు:**తెలంగాణ యాదవ మహాసభ జిల్లా యూత్ అధ్యక్షులు రాకేష్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు మహబూబాబాద్ పట్టణంలో ఆదివారం ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో అభిమానులు, మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాకేష్ యాదవ్ పై తమ అభిమానాన్ని వ్యక్తం చేసి పేదలకు అన్నదానం, బ్రెడ్లు, పండ్లు పంపిణీ సేవా కార్యక్రమాలు చేశారు. ప్రస్తుతం రాకేష్ యాదవ్ లండన్‌లో ఉన్నందువల్ల ఆన్లైన్ కాల్ ద్వారా శు భాకాంక్షలు తెలుపుతూ జన్మదిన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. పాల్గొన్న మిత్రులు రాకేష్ యాదవ్, కళ్యాణ్ రెడ్డి,రాజేష్ యాదవ్, మహేష్,సాయి కుమార్, పాల్గొన్నారు.

# సూరారం కేనాల్ కాలువకు మరమ్మత్తులు

### స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య



**జఫర్గడ్ ప్రతినిధి, సెప్టెంబర్ 14,(తరంగాలు):** మండలంలోని సూరారంకు నీళ్ళు వచ్చే కేనాల్ కాలువ మట్టితో పూర్తిగా నిండి పోవడం జరిగింది.ఆదివారం స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు ఈ కేనాల్ కాలువకు వెంటనే జేసీబీతో మట్టిని తొలగించి మరమ్మత్తు చేసి ఇప్పగూడెం కాలువ ద్వారా సూరారం గ్రామానికి నీటిని విడుదల చేయడానికి అవసరం అయినా పనులను దగ్గర ఉండి లిస్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య చేపించడం జరిగింది.ఇప్పగూడెం కేనాల్ కాలువ ద్వారా సూరారం గ్రామానికి నీళ్ళు వస్తాయని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సూరారం గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి సేవ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### సేవ పక్షం మండల కన్వీనర్,బోగోజు నాగేశ్వర చారి



**మహబూబాబాద్, ప్రతినిధి, సెప్టెంబర్.14, తరంగాలు:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మహబూబాబాద్ బిజెపి జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు ఆదేశానుసారం కేసముద్రం బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి మహబూబాబాద్ జిల్లానాయకులు తుంపిల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ప్రియతమా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని 17 సెప్టెంబర్ మొదలుకొని 15 రోజుల పాటు జాతీయ స్థాయిలో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించనున్న సేవా పక్షంలో స్వచ్ఛభారత్.భారత దేశాన్ని డ్రగ్ ఫ్రీ దేశంగా, భారత దేశ యువకులను మత్తుపదార్ధలకు బానిస అవ్వకుండా, మాదకద్రవ్య రహిత దేశంగా భారతదేశాన్ని రూపుదిద్దెందుకు చేసే ప్రయత్నంలో చెడు అలవాట్లకు దూరంగా ఉండే విధంగా యువకులకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను నిర్వహించనుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఓలం శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి భువనగిరి ఉపేందర్,బేతి వెంకన్న, జాటోత్ సురేష్, రమేష్, మూడవత్ అశోక్, జాటోత్ సుమన్,మంగ వెంకన్న, జాటోత్ నరేష్, బొల్లోజు వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం

# ఆడుతున్న ప్రభుత్వం

**ఫీజు బకాయిల విడుదలపై ప్రభుత్వం నిర్లక్ష్యం ఎందుకు?**
**రాష్ట్ర సర్కారు పెండింగ్ ఫీజులు చెల్లింపులు చెయ్యకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా?**
**కళాశాలలు బంద్ చేస్తున్న ప్రభుత్వ మౌనం సరికాదు**
**ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎస్ఎ స్టాలిన్**

**హన్మకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 14, తరంగాలు** కాకతీయ యూనివర్సిటీ : తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతుందని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎస్ ఎ స్టాలిన్ విమర్శించారు. శనివారం నాడు ఎస్ ఎ స్టాలిన్ ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రూ. 8550 వేల కోట్ల రూపాయల స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉండడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పెండింగ్ ఫీజులను విడుదల చేయకుండా పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని, సర్కారు ఫీజులు చెల్లింపులు చెయ్యకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కళాశాలలు బంద్ చేయడం వల్ల విద్యార్థుల చదువులకు తరచూ ఆటంకాలు కలుగుతున్న ప్రభుత్వంలో చలనం లేకపోవడం సిగ్గు చేటని, కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రియాంబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తూ ఫీజు బకాయిలు విడుదల చేయడం లేదని, సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడం సీఎం నిర్లక్ష్యానికి నిదర్శనమని, గత మూడు విద్యా సంవత్సరాల నుండి ఫీజు బకాయిలు రూ. 8550 వేల కోట్లు పూర్తిగా పెండింగ్ లో ఉన్నాయని, ఫీజు బకాయిలు విడుదల లేక విద్యార్థులతో పాటు బడ్జెట్ కళాశాలల యాజమాన్యాలు, సిబ్బంది కూడా ఇబ్బందులు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఫీజు బకాయిల విడుదల పై మాట తప్పారని, గతంలో డిగ్రీ కళాశాలలు రాష్ట్ర వ్యాప్తంగా సెమిస్టర్ పరీక్షలు బహిష్కరించడం వల్ల విద్యార్థులకు సకాలంలో పరీక్షలు జరగలేదని ఫీజు బకాయిలు విడుదల చేస్తామని చెప్తే కళాశాలల వారు పరీక్షలు నిర్వహించారని, కానీ ఇప్పటి వరకు ఫీజు బకాయిలు విడుదల లేక డిగ్రీ పూర్తి అయిన విద్యార్థులు డబ్బులు కట్టి మరి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారని, కొంత మంది విద్యార్థులు డబ్బులు కట్టలేక వారి చదువులను మధ్యలోనే ఆపేశారని, ఇప్పుడు ఇంజనీరింగ్ కళాశాలలు సైతం సెప్టెంబర్ 15 నుండి ఫీజు బకాయిలు విడుదల చేసే వరకు కళాశాలలు నిరవధిక బంద్ చేస్తామని ప్రకటించాయని, ఇప్పుడిప్పుడే ఇంజనీరింగ్ కళాశాలల్లో తరగతులు ప్రారంభం అయ్యాయని ఇంజినీరింగ్ కళాశాలలు బంద్ చేయడం వల్ల విద్యార్థుల చదువులపై తీవ్ర ప్రభావం పడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం వారు అధికారంలోకి వచ్చిన నాటి నుండి పెండింగ్ లో ఉన్న మరియు టోకెన్లు మంజూరు అయిన ఫీజు బకాయిలను విడుదల చేయడం ద్వారా ప్రభుత్వం పై భారం తగ్గుతుందని, వెంటనే ప్రభుత్వం కళాశాలల యాజమాన్యాలతో చర్చించి పెండింగ్ ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థుల ఆగ్రహానికి ప్రభుత్వం గురి కాక తప్పదని హెచ్చరించారు.



# మృతుల కుటుంబాలకు అరూరి పరామర్శ









**వర్ధన్నపేట ప్రతినిధి, సెప్టెంబర్ 14,తరంగాలు** : మృతుల కుటుంబాలను వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరురి రమేష్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వర్ధన్నపేట నియోజకవర్గం ఐనవోలు మండలం పంతిని గ్రామానికి చెందిన దంసాని రవి, అనిల్, రామరాజు తండ్రి వెంకటయ్య దశ దినకర్మ కార్యక్రమానికి వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.అదే గ్రామానికి చెందిన ఉప్పునూతల రాజు తల్లి ఉప్పునూతల వీరలక్ష్మి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం గ్రామ ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు ఉప్పరి శ్రీను తల్లి యాదమ్మ మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు.రామారం గ్రామానికి చెందిన మారం రాజీ రెడ్డి తండ్రి మల్లారెడ్డి,మాజీ ఎంపిటిసి కర్ర పుల్లమ్మ భర్త కర్ర వెంకట్ రెడ్డి,గజ్జెల యాకన్న ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరమార్శించారు. నియోజకవర్గ కేంద్రానికి చెందిన బైరు కుమారస్వామి మరణించగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే ఆరు రమేష్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.